18 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 82 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



అతి పురాతనమైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో గోకులాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

## ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ఆహ్వానం



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి కాశీం ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి ఆగస్ట్ 21 న ఓయూ లో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రావాలని ఆహ్వానం పలికారు. ఓయూలో 80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు హాస్టల్స్ ను ప్రారంభించి, గిరిజన సంక్షేమం శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సీఎం చేతుల మీదుగా జరుగనున్నది. ఇప్పటికే ఓయూ లో ఉన్న 25 హాస్టళ్లలో 7223 మంది విద్యార్థులకు వసతి ఉండగా సీఎం చేతుల మీదుగా ప్రారంభించే హాస్టల్స్ అదనపు వసతిని సమకూర్చనున్నాయి. ఇదే

## 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండవ విడత శిక్షణ ప్రారంభం

- గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** రాష్ట్రంలో లైసెన్స్ డ్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్ డ్ సర్వేయర్ల నియామకం పై ఆదివారంనాడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన

## ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందే అవకాశం



**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 17:** ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...

- రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన
- కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ
- ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం

**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 17:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర ఎన్నికల

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి



**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 17:** భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. రాధాకృష్ణన్

## గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన బిడ్డ

# సర్వాయి పాపన్న

- మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు
- సర్వాయి పాపన్న సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- పాపన్నగౌడ్ కు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:** గొల్లకొండ కోటపై జెండాను ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. తన పోరాటాలతో మొగల్ చక్రవర్తుల వెన్నులో వణికి పుట్టించిన వీరుడని అభివర్ణించారు. సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రోజున బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి కరీంనగర్ శివారులో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్వాయి పాపన్న సేవలను కొనియాడుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యాంశాలు... సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు, వెన్నుచూపని వీరుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన మొనగాడు, బహుజనుల ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈరోజు ఆయనను స్మరించుకోవడం నాకెంతో సంతోషంగా ఉంది. సర్వాయి పాపన్న బడుగు, బలహీన, పేదల పాలిట ఆపద్బాంధవుడు. సమసమాజ స్థాపన సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు. మొగల్ చక్రవర్తులకే ముచ్చెమటలు పట్టించి గోల్కొండ ఖిల్లాపై జెండాను ఎగరేసిన కొదమ సింహం. "అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ ఖిల్లాపై జెండా ఎగరేయడమే నా జీవిత ఆశయం" అని తల్లికి మాటిచ్చి అనుకున్నది సాధించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయి

## రాష్ట్రస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం

# బిజెపి సర్వసన్నద్ధం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** రాష్ట్ర స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వ సన్నద్ధం కావడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగడానికి సమావేశం నిర్వహించడం జరిగిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు మాట్లాడిన ముఖ్యాంశాలుదస్థానిక సంస్థల ఎన్నికల విషయమై ఇవాళ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అధ్యక్షతన పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావడానికి సమావేశం జరిగింది.ఇప్పటికే జిల్లా వర్క్‌షాప్‌లు, రాష్ట్ర వర్క్‌షాప్ అయిన వెంటనే 31 జిల్లాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల తయారీకి సంబంధించిన వర్క్‌షాప్‌లు పూర్తయ్యాయి.566 మండలాలకు సంబంధించి జెడ్పిటిసి ఎన్నికలు ఎక్కడ జరుగుతున్నాయో, ఎంపిటిసి ఎన్నికలు ఎక్కడ జరుగుతున్నాయో వాటికి సంబంధించిన వర్క్‌షాప్‌లు కూడా పూర్తయ్యాయి. మహాసంపర్క్ అభియాన్" పేరుతో, ఇంటింటికీ బీజేపీ "గడప గడపకు



పోలింగ్ బూత్ అధ్యక్షుడు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఆదివారం రోజున జరిగిన సమావేశంలో, ఆ కార్యక్రమాలపై సమీక్ష జరిగింది. ప్రజల దగ్గరకు మనం ఎంతవరకు చేరుకున్నామో విశ్లేషించారు. తదుపరి కార్యాచరణ కూడా నిర్ణయించబడింది. ఈ నెల 21 నుంచి 25 వరకు స్థానిక సమస్యలను ప్రజలకు తెలియజేయడం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను ఎలా నిర్వీర్యం చేశాయో వివరిస్తూ, మొత్తం 566 మండలాలలో ర్యాలీలు నిర్వహిస్తారు. అనంతరం మండల ఎంఆర్ఓలకు వినతిపత్రాలు అందజేస్తారు. ఇది ఆందోళన కార్యక్రమం. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, నిధుల లేమితో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఎలా

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

- బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం
- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి
- విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం
- ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ



**విశాఖ వెలుతురు ఆగస్టు 17:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను

## అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి - హరీశ్ రావు

- మోటార్లు చెడిపోతే నెపం తమపై వేసేందుకే ఈ కుట్ర అని ఆగ్రహం
- ప్రభుత్వాన్ని బీహెచ్ఈఎల్ కూడా హెచ్చరించిందన్న హరీశ్ రావు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు

వెలుతురు

## ఓయూలో జరిగే సమావేశానికి సీఎంకు ఆహ్వానం

కార్యక్రమంలో దాదాపు 10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూం పనులకు కూడా సీఎం ప్రారంభించ నున్నారు. అదే రోజు ఓయూలో ఉన్న టాగూర్ ఆడిటోరియం లో వెయ్యి మంది ప్రొఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి " తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు ప్రభుత్వ ప్రణాళిక" అనే విషయం మీద సీఎం ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారు. ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి గారేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో "సీఎం రీసెర్చ్ ఫెలో షిప్ " తో పాటు విదేశీ పర్యటనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నామని వీసీ తెలిపారు.

## ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ

ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు. ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

### అతి పురాతనమైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో గోకులాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో గోకులాష్టమి వేడుకల్లో భాగంగా గోపాల కాల కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే ఉట్టి కొట్టారు. అంతకుముందు మఠాధిపతి యోగానంద సరస్వతి తో కలిసి ఉత్సాహంగా గుబిడి నృత్యం చేశారు

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...

సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు. "ఎన్నికల సంఘం భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయాలని చూస్తే, మేము అలాంటి బెదిరింపులకు లొంగిపోమని స్పష్టం చేస్తున్నాం. పేద, ధనిక, వృద్ధులు, మహిళలు, యువత అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఈసీ నిర్భయంగా అండగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు. బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (%ూ×=%) కార్యక్రమంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య తాము ఎలాంటి వివక్ష చూపబోమని, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తమ రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తించడంలో వెనకడుగు వేయబోమని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పారదర్శకంగా పనిచేస్తున్నారని, వారు ధృవీకరించిన పత్రాలు, వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. "క్షేత్రస్థాయిలో పార్టీలు నియమించిన ప్రతినిధులు ధృవీకరించిన విషయాలు రాష్ట్రస్థాయి లేదా జాతీయస్థాయి నేతలకు చేరడం లేదో, లేక వాస్తవాలను పక్కనపెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. కొందరు నేతలు ఓటర్ల ఫోటోలను బహిరంగంగా ప్రదర్శించడంపై సీఈసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## 18 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండవ విడత శిక్షణ ప్రారంభం

నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను గాంధీ జయంతి రోజునాటికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి మే 26 నుంచి జూలై 26 వరకు 50 పనిదినాల్లో ఆయా జిల్లా కేంద్రాల్లో ఏడు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని , గత నెల 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించామని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణను కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ పూర్తయిన వెంటనే వీరికి లైసెన్స్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. వీరి సేవలను పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా సర్వే మాన్యువల్ ను రూపొందించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.ఛ

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది. మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

## అన్ని ప్రదేశాలలో జరుపుకునే పండుగ శ్రీకృష్ణాష్టమి....

**- మన్నేబోయిన కృష్ణ యాదవ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**

యావత్ ప్రపంచానికి దిక్సూచిగా నిలిచే శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా అన్ని ప్రదేశాల్లో జరుగుతాయని , కృష్ణాష్టమి పర్వదినానికి ఎంతో విశిష్టత ఉందని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు మన్నేబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి చోళ ఓ ప్రకాష్ యాదవ్. గుండబోయిన వెంకటేశ్వర్లు యాదవ్. అంజన్న యాదవ్. సత్యనారాయణ యాదవ్. దుబాయ్ శ్రీనివాస్ యాదవ్ హైదరాబాదులో జరిగిన కృష్ణాష్టమి వేడుకలను సందర్శించారు

## గొల్లకొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన బిడ్డ సర్వాయి పాపన్న

(మొదటి పేజీ తరువాయి..)

పాపన్నకు ఆనాడు సిద్ధాంతాలు తెలియవు. ప్రపంచ విప్లవాల అధ్యయనం అసలే లేదు. ఉన్నత రాజరిక వంశ పారంపర్యం లేదు. అతి సామాన్య కల్లుగీత కుటుంబం పాపన్నది. కానీ ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్ లు, భూస్వాముల దోపిడిని, దౌర్జన్యాలకు విసిగిపోయి ఎదిరించడానికి అతను చేసిన సాహసం ఎనలేనిది. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని 12 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్, సర్దార్ సర్వాయి పాపన్న దాదాపు సమకాలీనులే. ఇద్దరూ సామాన్య కుటుంబంలో పుట్టినోళ్లే. మొఘల్ చక్రవర్తులను ఎదిరించి రాజ్యాలను స్వాధీనం చేసుకున్న వాళ్లే. కానీ ఛత్రపతి శివాజీకి దేశ చరిత్రలో దక్కిన స్థానం సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కకపోవడం బాధాకరం. తాడిత, పీడిత ప్రజల కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాజ్యస్థాపన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి ఒక్కరూ స్మరించకపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పర్శరాములు గౌడ్, జిల్లా అధ్యక్షులు బుర్ర పర్శరాములు గౌడ్, గణగోని సత్తన్న గౌడ్, పడాల రమేశ్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్, పతంగి అనిల్ గౌడ్, మంజూ సంపత్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్, బత్తిని కన్నయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, బత్తిని రాజేశ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం

# బిజెపి సర్వసన్నద్ధం

ఇబ్బందిపెట్టాయో ఈ ఉద్యమం ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. మండల ర్యాలీలు పూర్తయ్యాక, ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2 వరకు అన్ని జిల్లా కేంద్రాలలో ర్యాలీలు నిర్వహిస్తారు. ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తారు. జిల్లాల్లో ఉన్న ప్రధాన సమస్యలను ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలపై ప్రభుత్వాన్ని మేల్కొల్పడం, ప్రజలకు ఈ ప్రభుత్వాలు ఎలా మోసం చేశాయో వివరించడం లక్ష్యం. ఈ నెల 21, 22 తేదీలలో "24 గంటల టూర్" కార్యక్రమం ప్రారంభమవుతుంది. రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి జిల్లాలో ఒక మండలంలో 24 గంటలు బస చేస్తారు. ఆ మండలంలోని ప్రతి గ్రామంలో యువ సమ్మేళనం, మహిళా సమ్మేళనం, భూతపూర్వ అధ్యక్షుల సమ్మేళనం, రచ్చబండ వంటి ఐదు నుంచి ఆరు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర అధ్యక్షుల టూర్ ప్రారంభమవుతుంది. అనంతరం 566 మండలాలకు (ఒక మండలాన్ని మినహాయిస్తే 565 మండలాలకు) రాష్ట్ర, జాతీయ, జిల్లా నాయకులు అందరూ 24 గంటలు బస చేస్తారు. అక్కడి సమస్యలను తెలుసుకుంటారు. అక్కడి కార్యకర్తల పరిస్థితి, రేపు పోటీ చేసే వారి వివరాలు, సంఘాల నాయకులను కలవడం, యువకులతో సమావేశం, లబ్ధిదారుల సమావేశం మొత్తం జెడ్పిటిసి స్థాయిలో ఒక నాయకుడు 24 గంటలు అక్కడే బస చేస్తూ కార్యక్రమం నిర్వహిస్తారు. మండల, జిల్లా ర్యాలీలు పూర్తయ్యాక ఈ కార్యక్రమం ఉంటుంది. దీనికి ముందుగా మోడల్‌గా రామచంద్రరావు టూర్‌ను ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తారు. సోషల్ మీడియా, మెయిన్‌స్ట్రీమ్ మీడియా ప్రాముఖ్యత పెరుగుతున్నందున, ఆగస్టు 24న హైదరాబాద్‌లో సంబంధిత కమిటీల కోసం వర్క్‌షాప్ నిర్వహిస్తారు. మహిళా మోర్చా, యువమోర్చా ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఎంపిటిసి స్థాయిలో మహిళా సమావేశాలు, యువ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన స్థానిక కార్యకర్తలతో పార్టీ సమావేశాలు నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ఇవన్నీ ఆదివారం రోజున బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించబడ్డాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, సంఘటనా మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి మధవి, మీడియా విభాగానికి చెందిన సుభాష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు. లీగల్ అంశాలపై కూడా చర్చ జరిగింది. ఎన్నికల కమిషన్ ఓట్లను ఎలా చేర్చుతుంది, దొంగ ఓట్లను ఎలా తొలగించాలి అనే విషయాలపై సమగ్రంగా చర్చించారు. అన్ని అంశాలకు రోడ్‌మ్యాప్ ఖరారు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అయ్యేలా ఈ సమావేశం జరిగింది. కొన్ని చిన్న మార్పులు ఉన్నాయి. హై లెవెల్ కమిటీ కూడా ఉంది. పార్లమెంట్ సమావేశాలు పూర్తయ్యాక ప్రత్యేకంగా సమావేశం పెట్టి రాజకీయ పరంగా వ్యూహరచన చేస్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ప్రత్యేక ప్రిపరేటరీ జరుగుతోంది. అన్ని ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు 24 గంటలు ఒక మండలంలో బస చేసేలా షెడ్యూల్ ఇస్తారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి...

### ఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి





**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 17:**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలనిఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి పిలుపునిచ్చారు. త్వరలో నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్ ఖండ స్వయం సేవకుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. తిమ్మాపూర్ ఖండ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు చెందిన స్వయం సేవకులతో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన వారు, వివిధ పార్టీలలో ప్రాధినిత్యం వహించే హైందవ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ముఖ్యవక్త గా హాజరైన కుమ్మరి కుంట సుధాకర్ జి మాట్లాడుతూ 1925 అక్టోబర్ 2 నాగ్ పూర్ లో ప్రారంభించబడిన సంఘం ఈ ఏడాది అక్టోబర్ తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుం టున్నదని పేర్కొన్నారు. కేవలం నలుగురు వ్యక్తులతో ఏర్పాటు చేయబడిన సంఘం నేడు లక్షలాది మంది స్వయం సేవకులతో విరాజిల్లుతున్నదని తెలిపారు. ఒకల క్ష్యం తో 100 ఏళ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని పేర్కొన్నారు.డా కేశవరామ్ హెగ్డేవర్ లాంటి వ్యక్తులతో స్థాపించిన సంఘం ఈ రోజు భారత దేశంలో ఒక శక్తిగా అవతరించిందని అన్నారు. దేశానికి మనమేమిస్తున్నామనే బృహత్తర ఆలోచననే సంఘం సమాజానికి సూచిస్తున్నదని తెలిపారు. రాబోయే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయిలోని ఉప మండలాల గ్రామాల్లో శాఖ కార్యక్రమాలను నిరంతరంగంగా నిర్వహించడం, ప్రతీ ఇంటికి వెళ్లి సంఘం లక్ష్యాలను వివరించడం, దసరా ఉత్సవాలలో హైందవ సమాజాన్ని పాత్రులను చేయడం, పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటి లక్ష్యాలను విజయవంతం చేసే దిశగా ప్రతీ స్వయం సేవక్ కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశం లో ప్రాంత సామాజిక సమరత సహ కార్యదర్శి పుల్లూరి రామారావు , ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, జిల్లా శారీరక్ ప్రముక్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి , నర్సింగ్ జి తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి

ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

## అలా చేస్తే బేరింగ్‌లు దెబ్బతింటాయి - హరీశ్ రావు

పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

### ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏటెల్లి శ్రీనివాస్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 17**



మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏటెల్లి శ్రీనివాస్ ను ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.డి.ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా అప్పం చెన్నకేశవ్, ఉపాధ్యక్షులుగా నోముల శంకర్, కోశాధికారిగా శివరాత్రి రమేష్,సహాయ కార్యదర్శి గా నడిగోటి నగేష్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ విలేకరులు భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ఎం.డి. నజీమ్, కె వి ఎస్ రాజు, నడిగోటి కృష్ణ, దేవి రెడ్డి సత్తిరెడ్డి, ఎండి ఇర్ఫాన్, వీరమల్ల రమేష్, కైరంకొండ సంతోష్ పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే ప్రమోషన్ల నిలుపుదల

- **ఎక్సైజ్ శాఖలో ప్రమోషన్లు ఇవ్వక ఎన్నేళ్ళయింది?**
- **మూడు డిపార్టుమెంట్లు వెరిఫై చేసి పంపినా...మంత్రి పేషీలో కదలని ఫైలు!**
- **సీఎం వరమిచ్చినా... మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టిస్తున్న ఓఎస్డీ**
- **హెడ్ ఆఫీసుతో పాటు అన్ని జిల్లాలో ఖాళీలుంటే కొత్త మద్యం పాలసీని ఎలా అమలు చేస్తారు..?**
- **బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**



ఎక్సైజ్ శాఖలో కమీషన్ల కోసమే ప్రమోషన్లు ఇవ్వకుండా కొందరు అధికారులు కుట్ర చేస్తున్నారని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ప్రమోషన్లు,బదిలీలలతో సంతోషంగా ఉంటే... ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు మాత్రం ప్రమోషన్లు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. డిపిసి గడువు ఈనెల 31 వ తేదీకి ముగుస్తుందని, అంతలోపు పదోన్నతులు ఇవ్వకుంటే మళ్ళీ ఏడాది సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మూడు డిపార్టుమెంట్లు వెరిఫై చేసి పంపి నెల రోజులు కావస్తున్నా...మంత్రి ఓఎస్డీ అడ్డుపడుతున్నారన్న సమాచారం తమకుందన్నారు. డిప్యూటీ కమిషనర్లు.. జాయింట్ కమిషనర్లుగా అయితే ఆమ్యామ్యాలు రావని మంత్రి సంతకం కాకుండా ఓఎస్డీతో చెప్పిస్తున్నారన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటి కమిషనర్లు రెండు, మూడు పోస్టులలో ఇంచార్జీలుగా పని చేస్తున్నారన్నారు. ఇంచార్జీలకు మేలు చేసేందుకు 30 లక్షల రూపాయలు లంచం కూడా ఓఎస్డీ పుచ్చుకున్నట్లు అతనిపై ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. రాబోవు కొంత టెండర్లలో డబ్బులు దండుకోవడం కోసమే ప్రమోషన్లకు అడ్డు తగులుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని జిల్లాలో ఇన్ని ఖాళీలుంటే కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఒక్క రోజులోనే ఫైల్ క్లియర్ చేసి పంపిస్తుంటే మంత్రి పేషీలో మాత్రం నెల రోజులు కావస్తున్నా క్లియర్ చేయడం లేదన్నారు. రంగారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్ డిప్యూటీ కమిషనర్ల పోస్టింగులు సైతం నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారన్నారు. ఎనిమిదేళ్లుగా బదిలీలు జరగక ఎక్సైజ్ కానిస్టేబుళ్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, సీఎం వరమిచ్చినా మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టించడం తగదని ఓఎస్డీ తీరుపై మండిపడ్డారు. ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ప్రమోషన్లు, బదిలీలు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, నాయకులు గాలిగల్ల సాయిబాబా, రేనట్ల మల్లేష్, దివాకర్ గౌడ్, యశ్వంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**- మంచిరెడ్డి కిషన్ రెడ్డి తోనే నియోజకవర్గం అభివృద్ధి**

**- బిఆర్ఎస్ పార్టీ మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్**



**మంచాల వెలుతురు ఆగస్టు17:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోకాంగ్రెస్ నుండి బిఅర్ఎస్ పార్టీ లోకి ఇరవైఐదు మంది యువకులు మంచాల మండలం బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాము మాద్గుల కృష్ణగౌడ్, సమక్షంలో చేరారు ఈసందర్బంగా మండలం అధ్యక్షుడు చీరల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ప్రకారం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయటంలో పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను గాలికి వదిలేసినా వారితో అభివృద్ధి సాధ్యం కాదని నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో బిఅర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిందం రఘుపతి నూతన గంటి శేఖర్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యండి జానీపాష పార్టీ నాయకులు చిందం జంగయ్య మంకు వినోద్ లాలగారి జంగయ్య మొగ్రి ఐలయ్య సంతోష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ నుండి బిఅర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు కాత్రోత్ వెంకటేష్ ప్రవీణ్ హరికిషన్ బాలజి బలరాం హరికిషన్ మహేష్, సపవట్ స్ ప్రవీణ్ హన్మంతు మోహన్ కు మార్ ఉదయ్ కిరణ్ స్.వినోద్ రజి నీకాంత్ నర్సురాం తదితరులు చేరారు

## నేడు గానసభలో ఫ్రెడ్ ఆఫ్ తెలంగా ణ అవార్డుల ప్రదానం...

**- ముఖ్యఅతిధిగా హాజరవనున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే య తదితరులు**



**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 17 :** శృతిలయ ఫౌండేషన్, సీల్ వేల్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని ఈనెల 18న ఫ్రెడ్ ఆఫ్ తెలం గాణ అవార్డులను ప్రదానం చేయ నున్నట్లు వ్యవస్థాపక కార్యదర్శి ఆమని ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవు తానని దత్తాత్రేయ చెప్పినట్లు ఆమె తెలి పారు. ఈ నెల 18వ తేదీ నేడు సోమవా రం చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయగాన సభలో సాయంత్రం 4 గంటలకు కార్యక్ర మం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రముఖ గాయని ఆమని నిర్వహణలో ప్రముఖ గాయని గాయకుల చే సేల్ వెల్ సీని సుస్వరాలు 76 శీర్షికన భక్తి గీతాల పన ఉంటుందని తెలిపారు.

## దైవభక్తి అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత

**- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్ర చార కార్యదర్శి జె.దశరథ్**



**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు17**
ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకో వడంతో మానసిక ప్రశాంతత లభిస్తుం దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. నగరంలో ని ఎల్.బి.నగర్ లో జరుగుతున్న బోనాల పండగ సందర్భంగా పోచమ్మ దేవాలయా న్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూ జలు నిర్వ హించారు. అనంతరం ఆయ న మాట్లా డుతూ ప్రజలందరూ సుఖసం తోషాలతో పాడిపంటలతో సుఖసంతోషా లతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్న ట్లు ఆయన తెలిపారు.

## నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- సుప్రీంకోర్టు అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల**




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 17:**
నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాంనగర్ లోని శ్రీ సాయి బ్యూటిషన్ సెంటర్ లో ఐడి కార్డులు, మరియు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు జడ్జి, సుప్రీంకోర్టు అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల హాజరయ్యారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ కమిషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ నీలా శ్రీధర్ అధ్యక్షత వహించారు. అధ్యక్షులుగా కటకం శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కల్వ వీరేందర్, ఉపాధ్యక్షులు బుస్సా రమేష్, కోశాధికారి సరాఫ్ రజనీష్, శ్రీకాంత్ గుప్తా, ముషీరాబాద్ నవీన్ గౌడ్ సినీ నటుడు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాల్యాద్రి నేరెళ్ల ప్రసంగిస్తూ హ్యూమన్ రైట్స్ సంస్థ మంచి మంచి కార్యక్రమాలు చేయాలని, నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నవ్వుతూ నవ్విస్తూ అందరిని ప్రేమపూర్వకంగా ఉంచేలా చేయాలని సూచించారు. ఉపాధ్యక్షురాలు సరాఫ్ తులసి గుప్తా కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆయన ఘనంగా సత్కరించారు. పలువురు తులసి గుప్తాను అభినందించారు. కార్యక్రమం ఆహుతులందరి సమక్షంలో ఎంతో ఉత్సాహంగా జరిగింది.

## సింగూర్ ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 17:**
సంగారెడ్డి జిల్లా డ్యామ్ సురక్షితత పై ప్రత్యామ్నాయ మార్గాలను , మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ ఈ పొచ్చా మల్లు, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న 31,968 క్యూసెక్కుల వరద దృష్ట్యా, సింగూర్ ప్రాజెక్ట్ నుండి దిగువకు 43,634 క్యూసెక్కుల వరదను ఐదు గేట్ల ద్వారా విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ సూచనల మేరకు, సింగూర్ జలాశయం భద్రతను కాపాడే విధంగా 520.5 మీటర్ల వరకు నీటి నిల్వను యావరేజ్‌గా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# భగవద్గీత మత గ్రంథం కాదు.. భగవద్గీత జీవన గీత..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నక్క వెంకటరమణ యాదవ్ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ మరియు గీతా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ద్వారకమై నగర్ వనస్థలిపురంశ్రీ త్రయోదశి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి అంగరంగ వైభవంగా జరిగింది ఈ జన్మాష్టమి సందర్భంగా గీత శిరోమణి శ్రీ తాడూరి విశ్వేశ్వర్ చే సంపూర్ణ భగవద్గీత పారాయణం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి





ముఖ్యఅతిథి అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రామదాసు తేజావత్ , ఆధ్యాత్మిక గురువు బైలూరు యోగేష్ ప్రభు , గంటా మనోహర్ రెడ్డి, పాలడుగు సరోజినీ దేవి, డాక్టర్ రాధాకృష్ణ, అర్ధ చంద్రప్రకాష్ రెడ్డి, దత్త పీఠం కావ్య, భగవద్గీత అష్టావధానయోగి మోహన్ రావు కార్యక్రమ నిర్వాహకులు నక్క శ్రీనివాస్ యాదవ్ పి బడే సాబ్ భగవద్గీత మనమందరం చదవాలి ప్రతి ఇంట్లో ఉండాలి ప్రతి ఒక్కరు చదవాలి భగవద్గీత అనేది జీవన గీత గీత చదువు రాత మార్చుకోవని రామదాసు అన్నారు స్వయాన శ్రీకృష్ణుడే అర్జునుడికి ఉపదేశించిన సారాంశం 18 అధ్యాయాలు 700 శ్లోకాల్లో ఉన్నది ప్రతి ఒక్కరం మనం దాన్ని భగవద్గీత చదివి అన్వయించుకొని మన కష్టాలు మన సుఖాలను చూసుకోవాలని తేజావత్ మాట్లాడారు యోగేష్ ప్రభు మాట్లాడుతూ మనం మట్టి మీద పడితే జననం మట్టి మన మీద పడితే మరణం కాబట్టి పంచభూతాలతో ఏర్పాటైన ఈ మానవ శరీరాన్ని ఎప్పుడు నిరంతరం మనం శ్రీకృష్ణుని ఆధ్యాత్మికమైన చింతనలో ఉండి మన ఆలోచనలు భగవత్ భగవంతుని మీదనే ఉండాలని ఆయన కోరారు డబ్బా పాలు తాగి డబ్బు డబ్బు అనుకుంటూ సమాజాన్ని దోచుకుంటూ సమాజంలో విలువలు లేకుండా పోతున్నాయి కాబట్టి మనమందరం భగవద్గీత యొక్క సారాంశాన్ని నేర్చుకొని చదివి మన పిల్లల్ని రాబోయే భవిష్యత్తులో అందరినీ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ఆయన కోరారు నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని యొక్క జన్మాష్టమి సందర్భంగా శ్రీత్రయోదశి దేవాలయంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం ఏర్పాటు చేయడం చాలా సంతోషం ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలి దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని నక్క శ్రీనివాస్ గారు వెల్లడించారు గీత ఫౌండేషన్ చైర్మన్ పి బడే సాబ్ మాట్లాడుతూ భగవద్గీత అనేది మత గ్రంథం కాదు ఇది జీవన గ్రంథం ప్రతి ఒక్కరు చదవాలి ప్రతి ఇంట్లో ఉండాలని ఉద్దేశంతో గీతా ఫౌండేషన్ ఏర్పాటు చేశాము.

ఇది ప్రతి నెల రెండవ ఆదివారం ఉంటుంది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భగవత్ భక్తులు వచ్చి విజయవంతం చేయాలని మనసారా కోరుకుంటున్నాం మీ సహాయ సహకారాలతోని ఈ గీత పారాయణం ఉంటుందని గీత పట్టుకో రాత మార్చుకోవని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం పెట్టాం కాబట్టి ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి ఆచరించాలి ప్రతిలో ప్రతి ఇంట్లో ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం కాబట్టి మనమందరం గీతా చదవాలి గీత నేర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతననిఆచరించాలని ఉద్దేశంతోనే ఆ దేవదేవుడైన ఆ శ్రీకృష్ణుని నామస్మరణలో అందరం ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో జగదీష్,రామకృష్ణ చంద్రమౌళి వీరన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్ సరళ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ భగవద్గీత పారాయణాయని విజయవంతం చేశారు

# తన పుట్టిన రోజున ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్డ్ ప్రభుత్వ హాస్టల్ కు వివిధ వస్తువులను అందజేసిన డా,, పెండెం కృష్ణ కుమార్

### 33 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, పర్యావరణవేత్త డా,, పెండెం కృష్ణ కుమార్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 17:**
ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటుడు, సమాజ సేవకులు, రచయిత, పర్యావరణవేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ రంగారెడ్డి జిల్లా మాన్సూరబాద్ లోని ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్డ్ ప్రభుత్వ హాస్టల్ నందు నందు తన పుట్టిన రోజు సందర్భంగా క్రాంప్టన్ కంపెనీ సీలింగ్ ఫ్యాన్లు, పెద్ద నోటీస్ బోర్డు, స్వాతంత్ర సమరయోధుల చిత్రపటం, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్ , ఆట వస్తువులు ,క్రికెట్ బ్యాట్, వరల్డ్ మ్యాప్స్ మరియు క్లాత్ బాగ్స్ అందజేయడం జరిగింది.అదేవిధంగా పర్యావరణం కొరకు సీడ్ బాల్స్ చల్లడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ ఇన్చార్జ్ నవీన మరియు వికలాంగ విద్యార్థులు కృష్ణకుమార్ ను అభినందించి కేకు కట్ చేయించారు. దాత పెండెం కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని ,దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చుడానికి క్లాత్ బ్యాగులను అందించడం జరిగింది. ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రశంసలు పొందిన వ్యక్తి పాఠశాలను సందర్శించడం విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, అది వారి భవిష్యత్తుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని ,ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, మెడికల్ రంగంలో వారు



అందిస్తున్న సేవలు, అన్నదానాలు పేదలకు ఆపన హస్తంగా నిలుస్తుంది. ప్లాస్టిక్ నిషేధం కొరకు ప్రతి ఒక్కరు క్లాత్ బ్యాగులను వాడవల్సిందిగా తెలుపుతూ క్లాత్ బ్యాగ్ లు అందజేయడం జరిగింది. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు ఆడంబరాలకు పోకుండా అనాధాశ్రమం , ప్రభుత్వ పాఠశాల లకు సహాయం చేస్తూ ఇతరుల కు కూడ చెప్తారు. కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే బాల బాలికలను ఆదుకోవడం వారి ప్రతిభ వెలికి తీయడానికి బాధ్యతగా వారికి మానసికోల్లాసానికి కృషిచేయాలని అన్నారు. పుట్టిన రోజు మాత్రమే కాక ఇతర రోజులలో విద్య, వైద్యం, క్లాత్ బ్యాగ్ ల వాడకం, నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి సంరక్షణ వంటి కార్యక్రమము లు గత 33 సంవత్సరాలుగా అనేక సేవలందిస్తూ తన స్వంత నిధులతో ఎంతో మందిని ఆదుకోవడం ప్రభుత్వ పాఠశాలల యందు జాతీయ నాయకుల చిత్రపటం, సరస్వతి దేవి చిత్రపటాలను, గోడ గడియారంలు, ఇండోర్ ఔట్ డోర్ ఆట వస్తువులు , వాటర్ క్యాన్స్, మెడికల్ కిట్స్, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ , టేబుల్స్,కుర్చీలు, అందుల పాఠశాలల నందు బ్రెయిలీ స్లేట్స్, మ్యాథమెటిక్స్ స్లేట్స్, స్టిక్స్, డెఫ్ అండ్ డం విద్యార్థుల కొరకు చాక్ పీస్, క్యాండిల్ యంత్రాలు, మానసిక వికలాంగులకు వృత్తి ఒకేషనల్ కోర్సు యంత్రంలు, అనాధ ఆశ్రమాల నందు గ్రాసరి కిట్ అవసరమైన విలువైన వస్తువులను బీరువాలు పాఠశాల సంబంధించిన సామగ్రిని ఎన్నో వస్తువులను అవసరమే వస్తువులను ఉచితంగా అందించి ఉన్నారు. మన భారత దేశంలో అక్షరాస్యత కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎన్నో పాఠశాల లో దేశభక్తి పెరగడం కోసం పాటుపడుతున్నారు. అంతేకాకుండా చలివేంద్రాలు అన్నదానాలు, మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాలు, బీపీ, షుగర్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు, మందులు ఉచితం గా ఇవ్వడం అనాధాశ్రమం లో కిట్స్, హాస్పిటల్లో వీల్ చైర్స్ ఇలా ఎంతో మంది ఎన్నో



రకాలుగా సేవలు చేస్తూ ఉన్నారు. ప్రతి పుట్టినరోజు ఎలాంటి ఆడంబరాలు లేకుండా అనాధ ఆశ్రమం లో జరుపుకుంటారు. ఇవే కాక నాలుగు సార్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన మూడు వందల పాత్రలు ప్రపంచంలో ఎవరు చేయని విధంగా రికార్డులకెక్కి అంతర్జాతీయ గుర్తింపు పొందారు. ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు సొంతంగా సుమారు లక్ష సంచులను తను సొంతంగా తయారు చేయించి వాటి పై మంచి కొటేషన్ లతో నీటిని పొదుపు చేయడం మొక్కలు నాటడం అనే కాన్సెప్ట్ తో ప్లాస్టిక్ వాడకుండా తన సొంత నిధులతో ఇవ్వడం జరిగింది. మొక్కలు నాటడం జరిగింది విద్యా వైద్య రంగాల్లో ముందుండాలని ఎన్నో సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

## యాదవ సంఘం వారు నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్







**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని యాదవ్ సంఘ భవనంలో కృష్ణుడికి పూజలు నిర్వహించి అనంతరం PRTU భవన్లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ యాదవుల అభివృద్ధికి తన తొడ్పాటు అందిస్తానని అన్నారు... రాజకీయాల్లో యాదవులు రావాలని వారికి ఎల్లప్పుడూ తోడ్పాటు ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జీవన్ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు

## తొలి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు పెద్ద ఎత్తున బీసీలు తరలి రావాలి.



**- బీసీ నేత జాజుల లింగంగౌడ్ పిలుపు**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**
నేడు అనగా 18- 8- 25 సోమవారం రోజున తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై వారి విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం కలదు సర్దార్ సర్వాయి పాపన్న గారి విగ్ర ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమానికి.... ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విశిష్టాధితులుగా.. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు, పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పాల్గొంటారు కావున ఈ మహత్తర శుభ కార్యక్రమంలో బీసీ నాయకులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

# అనుమతులు లేకున్నా అడిగేవారేరి?

**- నిబంధనలు పాటించకపోయినా పట్టించుకోని అధికారులు..**

**- ఫిర్యాదులు అందుతున్నా చర్యలు శూన్యం**



**కూకట్ పల్లి ఆగస్ట్ 17 వెలుతురు:** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో అనుమతి లేని బహుళ అంతస్థుల నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇటీవల అడ్డగోలు నిర్మాణాలు పెరిగిపోతున్నా అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారులకు మామ్మూళ్లు సమర్పిస్తే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి. కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని కమల ప్రసన్న నగర్ లో నిబంధనలను ఖాతరు చేయని కొందరు నిర్మాణ దారులు బహుళ అంతస్థుల భవనాలను అనుమతులు పొందకుండానే నిర్మించేస్తున్నారు. దీంతో పన్ను రూపంలో ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. అధికారులకు మామ్మూళ్లు ఇవ్వడం వల్లే వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం..ఇది జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ చెప్పే మాట..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. ప్రమాదకరంగా నిర్మాణాలు జరుగుతున్నా కనీసం బాధ్యతగా వ్యవహరించడం లేదు. గడిచిన కొన్ని నెలలుగా ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో వెలిసిన అక్రమ భవన నిర్మాణాల్లో చాలా వరకు ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలకు నీళ్లొదిలారు. అడ్డగోలుగా సెల్లార్ తవ్వకాలు చేపట్టారు. ఇప్పటికైనా పర్మిషన్ లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఏడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 472 మందికి వైద్య పరీక్షలు, 87 మంది కంటి పరీక్షలకు ఎంపిక



**గట్టుప్పల్ వెలుతురు ఆగస్టు 17:**



కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది... మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన ఆరు ఉచిత కంటి వైద్య శిబిరాలలో 4355 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1051 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు ఆదివారం రోజున గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఏడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈ ఏడో విడత ఉచిత వైద్య శిబిరంలో 472 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.. వీరిలో 87 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.. ఆపరేషన్లకు ఎంపికైన వారిని వెంటనే హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు... కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు..



## కొమ్మయిగూడెం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ మారమ్మ బోనాలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 17**

కొమ్మాయిగూడెం గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్న పెద్ద తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ, మారమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో ఆడపడుచులందరూ ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసుకువచ్చి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాడిపంటలు పిల్లా పాపలు తో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించడం జరిగింది. బండ మధుకర్ రెడ్డి అంజిరెడ్డి, బెల్లి లింగస్వామి, ఆగు ఆనందు బొంత లక్ష్మయ్య గడ్డ ప్రభాకర్, బండ సంతోష్ రెడ్డి రేపాక లింగస్వామి మోటే నరేష్ తీర్పాల మల్లయ్య గురజాల మహేష్ రెడ్డి మచ్చ మహేష్ బెల్లి ముత్యాలు గురజాల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్వరాజ్య జ్యోతి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సంగారెడ్డిలో విగ్రహావిష్కరణ.

**- సంగారెడ్డి జిల్లాలో ఘనంగా వేడుకలు జరగనున్నాయి.**

**- ముఖ్యఅతిథులుగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తదితరులు.**



**సంగారెడ్డి వెలుతురు ఆగస్టు 17:** తెలంగాణ గర్వకారణం, బహుజన చక్రవర్తి, స్వరాజ్య సంకేతం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ఘనంగా వేడుకలు జరగనున్నాయి. ముఖ్య అతిథులుగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తదితరులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 18వ తేదీ ఉదయం 10 గంటలకు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడనుంది. సామాన్య గౌడ కుటుంబంలో జన్మించినప్పటికీ, పాపన్న గౌడ్ తన వీరత్వం, ధైర్యం, ప్రజాహితం కోసం చేసిన పోరాటాలతో చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచారు. మొఘల్ దౌర్జన్యాన్ని ఎదిరించి, అణగారిన వర్గాలకు స్వరాజ్య దీపం వెలిగించిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. కిలాషాపూర్ కోట నుంచి పాకాల గోడల దాకా, ముప్పైకి పైగా కోటలను నిర్మించి ప్రజల రక్షణ కోసం పోరాడిన ఈ వీరుడు గెరిల్లా యుద్ధాలతో మొఘల్ సైన్యాన్నే వణికించారు. కుల, మత భేదాలను చెరిపివేసి సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పాపన్న గౌడ్, దళిత బహుజన హృదయాల్లో దైవంలా స్థానం సంపాదించారు. చివరికి ద్రోహుల కుట్రలకు బలై వీరమరణం పొందినా ఆయన నామమే స్వరాజ్య జ్యోతి, తెలంగాణ గర్వకారణంగా నిలిచింది. జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గౌడ సంఘం అధ్యక్షుడు నక్క నాగరాజ్ గౌడ్ ప్రజలను ఆహ్వానించారు. "ప్రజా నాయకుడు పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ మహనీయుని త్యాగాలకు స్మారకంగా, యువతకు ప్రేరణగా ఈ విగ్రహం నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని మహనీయుని జ్ఞాపకం చేసుకోనున్నారు. పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ తెలంగాణ చరిత్రలో ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 'సీఎం సహాయ నిధి పేదలకు వరం'

**- జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్ రావు....**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఝరాసంగం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 8 లబ్దిదారులకు గాను సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైనా రూ. 3,51,000ల విలువగల చెక్కులను ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లతో కలిసి లబ్దిదారులకు అందజేశారు.

**లబ్ధిదారుల పూర్తి వివరాలు:**

కమలప్పలి గ్రామానికి చెందిన తటిపల్లి విఠ బాయి కి రూ..30,000లు, బగ్గి నీలమ్మ కి రూ. 60,000లు, ఎల్గోయి గ్రామానికి చెందిన సమిన బేగం కి రూ. 51,000లు, గడ్డ బుజ్జమ్మకి రూ. 42,000లు, మచ్నూర్ లి గ్రామానికి చెందిన తహేర బేగంకి రూ. 39,000లు, ఎడకలపల్లి గ్రామానికి చెందిన నడిమిదొడ్డి సూర్య ప్రకాష్ కి రూ. 54,000లు, చిల్కేపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి నగేష్ కి రూ. 51,000లు వనంపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ కిన్ని దొడ్డికి రూ. 24,000లు యున్నారు. ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావుకి, మండల పార్టీ అధ్యక్షుడు కి, బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ లు ప్రభు, సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ఖిజర్, బాబు మియ తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలోగల డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాకర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డిలు స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహకి రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి, డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ యం.పి.పిలు గుండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ సోసైటి చైర్మన్ ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, మైనార్టీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యం.పి.టి.సిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ్ పూర్‌లో గోమాతకు అంత్యక్రియలు

**- భజనల నడుమ పూజలు కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు**



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 17 :** నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో గోమాత అంత్యక్రియలు ఆదివారం భక్తి భరితంగా జరిగాయి. గ్రామ హనుమాన్ మందిరానికి చెందిన ఆవు ఆకస్మికంగా మృతిచెందడంతో గ్రామస్తులంతా ఒక్కటై భజనలు చేస్తూ పూజలు నిర్వహించారు. గోమాతకు చివరిసారిగా హారతులు ఇచ్చి, శాస్త్రోక్తంగా అంత్యక్రియలు జరిపారు. గోమాత మృతదేహాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతతో సహా విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విజేత హై స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 17 :**

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణ, రాధల వేషధారణతో ఆకట్టుకుని అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భజనలతో వేదికను కలకళాలడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీకృష్ణుని జీవితచరిత్రలోని ధర్మం, న్యాయం, నీతి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలి. విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలను కూడా పిల్లలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆరెగూడెం గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం ఘనంగా ముత్యాలమ్మ బోనాలు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 17**

కొమ్మాయిగూడెం (ఆరెగూడెం) గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్న పెద్ద తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ, బోనాలు భక్తిశ్రద్ధలతో ఆడపడుచులందరూ ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసుకువచ్చి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాడిపంటలు పిల్లా పాపలు తో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించడం జరిగింది.

## వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

**- జహీరాబాద్ పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె. వినయ్ కుమార్ వినాయక చవితి సందర్భంగా జహీరాబాద్ పట్టణ ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ నుంచి వినాయక చవితి ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే తెలంగాణ పోలీస్ పోర్టల్ యందు ఆన్లైన్ ద్వారా సమాచారం నమోదు చేసుకోని అనుమతి తీసుకోవాలని వారు సూచించారు. అలాగే గణేష్ విగ్రహాల స్థాపన మరియు ప్రక్రియ కోసం పోలీసులకు సూచన కొరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోను విధానము https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా తెలియజేశారు

# పేకాట స్థావరంపై దాడి... 8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**- రూ.55,350 లు నగదు, 7 మోటార్ సైకిల్లు, 8 మొబైలు ఫోన్ లను స్వాధీనం...**

**- వివరాలు వెల్లడించిన పట్టణ ఎస్ఐ ఎం కాశీ నాథ్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పిఎస్ పరిధిలోని హొతి-బి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం... పక్కా సమాచారంతో పేకాట ఆడుతున్న విషయం తెలుసుకొని దాడి చేయగా 8 మందిని స్పాట్లో అరెస్ట్ చేశారు. పేకాట స్థావరంపై దాడిలో రూ. 55,350లు నగదు, 7 మోటార్ సైకిల్లు, 8 మొబైలు ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట, మట్కా, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరమవుతుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారమిచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ కాశీ నాథ్ తెలిపారు.

# గణేష్ మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**- హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 17:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో న్యాల్ కల్ మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులు పోలీస్ వారికి తప్పనిసరిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలిపారు. ఎస్ఐ సుజిత్ ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు %జూశీశ్రీఱవజూశీఖ్రీ.ంజూశీశ్రీఱవ.స్త్రశీజ.ఱఅ% లింక్ పై మీ యొక్క గణేష్, మండపం వివరాలు అన్ని పైన తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరని సూచించారు. మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపాలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సరైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరని ఎస్ఐ దోమ సుజిత్ వారు వెల్లడించిన పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన కుండపోత వర్షం

- వేల ఎకరాల్లో పంట నష్టం
- రోడ్లు, వంతెనలు దెబ్బ తినడంతో రాకపోకలకు ఇబ్బందులు
- బీజేపీ నాయకులతో కలిసి స్వయంగా ఎమ్మెల్యే గుల్లాలతో మట్టిపోసిన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 17:** శనివారం భారీ వర్షంతో దెబ్బతిన్న వరద ముంపు ప్రాంతాలలో ఆదివారం ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, తంతోలి, చించుగాట్, లోకారి, వన్ వాట్ తదితరుల ముప్పు ప్రాంతాలలో పర్యటించారు. వాగులు వంకలు దాటుతూ, నడుమంటి నీటిలో నుండి వెల్లి పలు గ్రామాల్లో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కోతకు గురైన రోడ్లను పరిశీలించి స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి స్వయంగా ఎమ్మెల్యే గుల్లాలతో మట్టిపోసి తాత్కాలికంగా రాకపోకలకు సౌకర్యాన్ని కల్పించారు. మరోవైపు భారీ వరదతో కోతకు గురైన రోడ్డు వద్ద వెళ్లలేని పరిస్థితుల్లో కర్రలు వైర్ల సాయంతో బ్రిడ్జి ఎక్కి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. అదేవిధంగా అల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. వందల ఎకరాల్లో ఈపుగా పెరిగిన పత్తి పంట మొక్కలు నీట పాలు కావడంతోపాటు పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఎమ్మెల్యేతో తమ ఆవేదనను వెళ్ళగక్కారు. దింతో రైతులు అధైర్య పడవద్దు అంటూ అన్నివిధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఎకరానికి 40 నుండి 50 వేల పెట్టుబడి పెట్టి మరో నెల రోజుల్లో చేతికందే పంట నీట మునగడం రైతులను తీవ్ర నష్టానికి గురిచేసిందన్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనా వేయాలని సూచించారు. మారుమూల గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లు వంతెనలకు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టాలని సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు దయాకర్ మాళవి రాజు శ్రీకాంత్



హనుమంతు దావలత్ ప్రసాద్ కిరణ్ స్థానిక ప్రజలు ఉన్నారు.











